నిధులున్నా.. టెండర్ దశలోనే!

అసంపూర్తిగా స్కిల్ డెవలప్‌మెంట్, మల్టీయుటిలిటీ సెంటర్ల నిర్మాణాలు

- గాడి తప్పిన లక్ష్యం
- మున్సిపాలిటీలో కుంటుపడిన అభివృద్ధి


అసంపూర్తిగా ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్..

ఇల్లెందు: అదనపు నిధులున్నా.. పనులు సున్నా అన్నట్లు మారింది. ఏ పని చూసినా టెండర్ దశలోనే ఉన్నాయి. ఇల్లెందు మున్సిపాలిటీలో నిర్మించ తలపెట్టిన 'స్కిల్ డెవలప్‌మెంట్, మల్టీయుటిలిటీ సెంటర్ల' నిర్మాణాలు రెండేళ్లుగా అసంపూర్తిగా మిగిలాయి. ఆరునెలల క్రితం మొదటి దశ కింద మల్టీయుటిలిటీ సెంటర్‌కు రూ.90 లక్షలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు రూ.80 లక్షలు నిధులు కేటాయించి పనులు ప్రారంభించి కొంతమేరా చేశారు. ఈ మేరకు రెండో దశలో నిధులు కేటాయించినా టెండర్ ప్రక్రియ పేరుతో అసంపూర్తిగా ఉండటంతో వాటి లక్ష్యం నెరవేరకుండాపోతోంది.

అందుబాటులోకి రాని స్కిల్ డెవలప్‌మెంట్..

యువత జీవనోపాధికి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలనుకునే నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ధ్రువపత్రం అందజేసి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయనున్న నైపుణ్యాభివృద్ధి కోర్సుల నిలయం (స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్) నిధులు సరిపడక నిలిచిపోయింది. ట్రైనింగ్ ప్రొవైడర్ అంటే సెకండ్ పార్టీ ద్వారా వివిధ ట్రేడ్‌ల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడానికి అనువైన ప్రాంగణంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో మౌలిక సదుపాయాలు, పరికరాలు, సంబంధిత సౌకర్యాలు కల్పించటం కోసం రూ.1.50 కోట్లు నిధులు కేటాయించారు. మూడేళ్ల క్రితం భూమి పూజ చేయగా నిధులు సరిపడక పనులు నిలిచిపోయాయి. మళ్లీ అదనపు నిధులు కేటాయించగా టెండర్లకు పిలవకపోవడంతో అందుబాటులోకి రాకుండా పోయింది.

టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి..

నిధులున్నా పనులు ముందుకు సాగటం లేదు. టెండర్ ప్రక్రియ దశలో ఉన్నాయి. సకాలంలో టెండర్ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని వస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

– అంకెపాక నవీన్, మాజీ కౌన్సిలర్, ఇల్లెందు

వారంలో టెండర్

నిధులు ఉన్నాయి. కానీ టెండర్ పిలవాల్సి ఉంది,. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా టెండర్‌కు పిలవలేకపోయాం. మరో వారంలో టెండర్ పిలిచి అగ్రిమెంట్ చేసి ఇస్తాం.

– కె.మురళి, డీఈఈ , మున్సిపల్ విభాగం, ఇల్లెందు


మల్టీ యుటిలిటీ సెంటర్..

వాహనాలకు అడ్డాగా 'మల్టీ యుటిలిటీ సెంటర్..

పట్టణ నడిబొడ్డున పాత సింగరేణి క్వార్టర్స్ ఏరియాలో మూడేళ్ల క్రితం పనులు ప్రారంభించిన 'మల్టీ యుటిలిటీ సెంటర్' అసంపూర్తిగానే ఉంది. రూ.1.30 కోట్ల నిధులతో స్లాబ్ నిర్మాణం వరకు పూర్తవ్వగా ఫినిషింగ్, విద్యుత్, మరుగుదొడ్లు, స్నానపు గదులు, ప్రహరీ, లైటింగ్, సంప్, మోటార్‌లు బిగించాల్సి ఉండగా నిధులు సరిపడక నిలిచిపోయాయి. ప్రస్తుతం వాటికి నిధులు కేటాయించినా టెండర్లకు పిలవకపోవడంతో సభలు, సమావేశాలు, పెళ్లిళ్లు, శుభ, అశుభ కార్యాలకు, వాహనాలు నిలిపేలా మారింది

క్లుప్తంగా

కార్పొరేట్ స్థాయిలో సింగరేణి విద్యాసంస్థలు


మాట్లాడుతున్న సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్

ఇల్లెందు/సింగరేణి(కొత్తగూడెం): విద్యారంగంలో ఎంతో చరిత్ర కలిగిన సింగరేణి విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి బోధన అందుతోందని సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ తెలిపారు. ఇల్లెందు జేకే సింగరేణి హైస్కూల్‌తో పాటు కొత్తగూడెంలోని కేసీఓఏ క్లబ్‌లో గురువారం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. విద్యాసంస్థల్లో చదువుతో పాటు ఆటపాటల్లోనూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. సంస్థ పరిధిలో యాభై ఏళ్ల చరిత్ర కలిగిన పాఠశాలలు ఉండగా, సింగరేణి కార్మికులు, మాజీ కార్మికులు, ఉద్యోగులు, మాజీ కార్మికులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సమావేశంలో సింగరేణి విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు టి.సంధ్యారాణి, ఏ.దేవిక, శ్రీనివాస్, సీహెచ్.శారద, టి.సంధ్యారాణి, అధ్యాపకులు కె.శ్రీల, డాక్టర్ కె.రాజ్యలక్ష్మి, పి.జరాసిని, భాగ్యమ్మ, రాజ్యలక్ష్మి, హెచ్‌ఎంలు బి.శ్రీనివాసరావు, ఏ.సాయిసుజాత, అకడమిక్ ఇన్‌చార్జ్ బొద్దుల శ్రీనివాసరావుతో పాటు శ్రీలత, రాజ్యలక్ష్మి, నాగమ్మ, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

పాల్వంచ: విద్యుత్ రంగ అభివృద్ధిలో ప్రధాన భూమిక వహిస్తున్న సుమారు 18,500 మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పలు కార్మిక సంఘాల నాయకులు అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని 1104 యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో పాల్వంచ కేటీపీఎస్‌కు చెందిన ఆర్టిజన్ జేఏసీ ప్రధాన కార్యదర్శి బానోతు శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓదేలు ఆధ్వర్యంలో ప్రధాన కార్మిక సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. జి.సాయిబాబు, ఈ.శ్రీధర్, శ్రీధర్, ఇతిహాజ్, అరవింద్, అలీ బాషా, షకీల్, నందీశ్వర్, సయ్యద్, హుస్సేన్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌కార్డు ప్రయోజనాన్ని పెంచాలి


వినతిపత్రం అందజేస్తున్న సత్యనారాయణ

కొత్తగూడెంటౌన్: హెల్త్‌కార్డుల ప్రయోజనాన్ని మరింత పెంచాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర లా సెక్రటరీ ఆర్.తిరుపతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సెక్రటరీ కార్యాలయంలో తిరుపతిని కలిసి వినతి అందజేశారు. 2019 నుంచి న్యాయవాదులుగా నమోదైన వారికి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా పరిధి పెంచాలన్నారు. ఈ విషయమై ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఆంక్షలు లేని రుణాలు ఇవ్వండి

ఇల్లెందు: రాజీవ్ యువవికాసం రుణాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా మంజూరు చేయాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మేకల శ్యామ్ సీఎం రేవంత్‌రెడ్డికి గురువారం ఒక లేక రాశారు. ఈ మేరకు బ్యాంక్ అధికారులు పాన్‌కార్డు, సిబిల్ స్కోర్, ప్రైవేట్ రుణాలు, ఇతరు రుణాలకు సంబంధం లేకుండా రాజీవ్ యువ వికాసం రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ మేరకు సీఎంఓ ఆఫీస్ నుంచి స్పందిస్తూ ఆయన ఫోన్‌కు మెసేజ్ వచ్చినట్లు శ్యాం తెలిపారు.

ఆరు గ్యారంటీల అమలులో విఫలం


ధర్నాలో నాయకులు గ్రామస్తులు

సుజాతనగర్: ఆరుగ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమయిందని సీపీఎం నాయకులు కున్సోత్ ధర్మా అన్నారు. ఆరుగ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరుగ్యారంటీల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, ప్రభుత్వం అధికారం చేపట్టి 16 నెలలు కావస్తున్నా ఏ సంక్షేమ పథకం పూర్తిగా ప్రజలకు చేరలేదన్నారు. వీర్ల రమేష్, కాట్రాల తిరుపతిరావు, బాణోత్ కూమారి, కొమర రెడ్డి, మోతి కున్సోత్ సునీల్, ధారవత్ వీరు, బాణోత్ కిషన్ పాల్గొన్నారు.

ఇల్లెందు పరిరక్షణ బాధ్యత అందరిది


మాట్లాడుతున్న త్యాగరాజు

టేకులపల్లి: సింగరేణి సంస్థ పుట్టినిల్లయిన ఇల్లెందు మనుగడ ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యాన కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు అన్నారు. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ వ్యవహరించిన తీరుతో సింగరేణి సంస్థ, కార్మికులు నష్టపోయారని తెలిపారు. మండలంలోని కోయగూడెం ఓసీలో గురువారం జరిగిన పిట్‌మీటింగ్‌లో ఆయన ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావుతో కలిసి త్యాగరాజు మాట్లాడారు. మోదీ, కేసీఆర్ తీరుతో సింగరేణికి అనేక రకాలుగా నష్టం జరగగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒడిశాలోని నైనీ బ్లాక్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రారంభించారని తెలిపారు. అలాగే, కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లడానికి అవాంతరాలు లేకుండా రెఫరల్ లభిస్తోందన్నారు. కాగా, రానున్న రోజుల్లో కొత్త గనుల సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాకం అశోక్, రామారావు, బాసు, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కార్యదర్శి ఎవరో తెలియక అయోమయం'

టేకులపల్లి: ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పైలెట్ గ్రామంగా ఎంచుకున్న మండలంలోని కోయగూడెం పంచాయతీ కార్యదర్శి ఎవరో తెలియక ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు జాబితాలో వారి పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు కార్యదర్శి వసంతరావుని లిస్ట్ అడిగితే ఏఈ వద్ద ఉందంటున్నారని, ఏఈని అడిగితే కార్యదర్శి వద్దనే ఉందంటున్నారన్నారు. ఎంపీడీఓను అడిగితే కార్యదర్శి గోపాలకృష్ణ వద్ద లిస్టు ఉందంటున్నారని అసలు కార్యదర్శి ఎవరు అనేది అర్థం కావట్లేదన్నారు. కోయగూడెం కార్యదర్శిగా పని చేసిన వసంతరావు బదిలీల్లో తడికలపూడికి, అక్కడి కార్యదర్శి గోపాలకృష్ణ కోయగూడెంకు బదిలీ అయ్యారని, కానీ వసంతరావే కోయగూడెంలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. బదిలీ అయినప్పటికీ అదే పంచాయతీలకు సదరు కార్యదర్శులు డిప్యూటేషన్ చేయించుకోవడంపై అనుమానాలకు తావిస్తోందని, అధికారులు స్పందించాలని కోరారు.

నీటిఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి


పంపు ప్రారంభిస్తున్న దృశ్యం

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీలోని వార్డుల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని 35వ వార్డు మాజీ కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి అన్నారు. గురువారం వార్డులో నూతనం ఏర్పాటు చేసిన బోరుకు పంపు కనెక్షన్లు ఇచ్చిన సందర్భంగా వాటిని ప్రారంభించారు. నరసింహాచారి, భోగ్యం భద్రయ్య, లల్లి, వెంకటయ్య, అంజలి, జానకమ్మ, వెంకటనర్సు, ఫాతిమా పాల్గొన్నారు.

సన్మానం

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి ప్రధానాస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్‌ను గురువారం గాంధీపథం జిల్లా కన్వీనర్ చింతచెరువు గోర్షెమ్ ఆధ్వర్యంలో సన్మానించారు. గుండె ఆపరేషన్లు, క్యాథ్‌లాబ్‌ను ఆస్పత్రిలో ఏర్పాటు చేయాలని కోరారు. దేవకర్ణ, కోరి లాలీబాయి, రామతులసి, కృష్ణమూర్తి, మోహన్ పాల్గొన్నారు.


డిగ్రీ కళాశాల సందర్శన

పాల్వంచరూరల్: మండల పరిధి లక్ష్మీదేవిపల్లిలోని పీఎంశ్రీ కింద ఎంపికైన సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం, బోధన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ అన్వేష్, పద్మ తదితరులు ఉన్నారు.

మట్టి తవ్వకాలు పరిశీలన

చుంచుపల్లి: మండల పరిధిలోని బృందావనం వద్ద మట్టి తవ్వకాలను చేపట్టి అభివృద్ధి పనులకు కాకుండా ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారనే ఫిర్యాదుతో గురువారం తహసీల్దారు కృష్ణ, మైనింగ్ ఏడీ దినేష్ ప్రదేశాన్ని పరిశీలించి మట్టి తవ్వకాల వివరాలను సేకరించారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీపీఓ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌కె.యాకూబ్‌షావలి, టీపీజీపీడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావులు మాట్లాడుతూ... పంచాయతీ కార్మికులకు ఉరితాడుగా ఉన్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీఓ నెంబరు 60 ప్రకారం పంచాయితీ వర్కర్లకు పెంచిన వేతనాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూప భాస్కర్, మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం, మల్సూర్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ లక్ష్మణ్, సహాయ కార్యదర్శి నీలం భాస్కర్, కోశాధికారి భూనోత్ ధన్వంత్‌రావు, సుమన్, రామ్‌చందు, మంచ్యా, రాజయ్య, రాము, సేవియా, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నియామకాలపై విచారణ చేపట్టాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అవుట్‌సోర్సింగ్ నియామకాలపై విచారణ చేపట్టాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్‌ను సేవాలాల్ బంజారా సంఘం ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నియామకాల్లో అక్రమాలు జరిగాయని, వీటిపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ నియమకాలు తాత్కాలికంగా నిలిపివేసి మరలా వారిని విధుల్లోకి తీసుకున్నారన్నారు. ఈ నోటిఫికేషన్‌ను రద్దుచేసి మళ్లీ కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నాయకులు బానోత్ శ్రీనివాస్, నాగరాజు, బోడ మంగ్య, హరీష్, బాలాజీ, గణేష్ ఉన్నారు.

పర్యావరణంపై అవగాహన అవసరం


చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కొత్తగూడెంఅర్బన్: పర్యావరణంపై సంపూర్ణ అవగాహన పెంచితేనే మానవజాతి మనుగడ సాధ్యమవుతుందని ఖమ్మం రోటరీ క్లబ్ సభ్యులు, గ్రీన్ వారియర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు గురువారం కొత్తగూడెంలోని ఐఎన్‌టీయూసీ నాయకులు చంద్రశేఖర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణిలో 20 ఏళ్లుగా పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణ, మట్టి గణపతులపై సింగరేణి ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న త్యాగరాజును అభినందించారు. ఐఎన్‌టీయూసీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, చిన్ని, రాజమల్లు ఉన్నారు.

శిక్షణతోనే నైపుణ్యాభివృద్ధి

పాల్వంచరూరల్: శిక్షణ పొందడంతోనే విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి సాధిస్తారని ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ అన్నారు. మండల పరిధి లక్ష్మీదేవిపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో గురువారం ఇన్ఫోసిస్ ఉన్నతి సంస్థ ఆధ్వర్యంలో 'యు నెక్స్ట్' కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధిపై నిర్వహించిన 30 రోజుల శిక్షణ పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు అభిషేక్, కెరియర్ గైడ్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ టి.అరుణకుమారి, సభ్యులు రాంబాబు,డాక్టర్ జె.మాధవి, రమేష్, కామేశ్వరరావు, స్వరూపరాణి, కొండలరావు, శ్రీనివాసరావు, మాధవి, శ్రీదేవి, విజయప్రసాద్, దీపిక, పర్వీన్, కరిమ, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

బోనస్‌తో అదనపు ప్రయోజనం

- ఎమ్మెల్యే కోరం కనకయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందురూరల్: ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌తో రైతులకు అదనపు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అక్కడే విక్రయం కోసం రైతులు తరలించిన ధాన్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు పండించిన ప్రతీ గింజను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, మద్దతు ధరతోపాటు ప్రభుత్వం అందించే బోనస్ ధాన్యం పండించిన రైతులకు మేలు చేస్తుందన్నారు. అకాల వర్షాలు ఇబ్బంది పెడుతున్నాయని కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం తడవకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తడవకుండా రైతులకు సహకరించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ మెట్టెల కృష్ణ, ఏడీఏ లాల్‌చంద్, ఏవో సతీష్, పీఏసీఎస్ సీఈవో హీరాలాల్, మండల రాము, పూనెం సురేందర్, తాటి భిక్షం, ప్రసన్న, శారద తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ఉండాల్సిందే


అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు: ప్రతీ ద్విచక్ర వాహనదారుడు వాహనం బయటకు తీస్తే తప్పనిసరిగా హెల్మెట్‌తో రావాలని, అతి వేగంగా నడిపితే ప్రమాదాలబారిన పడుతారని డీఎస్పీ చంద్రభాను అన్నారు. ఈ మేరకు గురువారం ఇల్లెందు గోవింద్ సెంటర్‌లో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలువురికి అవగాహన కల్పించారు. మద్యంమత్తులో వాహనాలు నడపొద్దని, అతి వేగంతో ప్రాణాలు కోల్పోతారన్నారు. పట్టణంలో సీసీ కెమెరాలు ఉన్నాయని, అతి వేగంగా వాహనం నడిపతే జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్‌లు హసీనా, సూర్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

కొత్తగూడెంటౌన్: ఆస్పత్రుల్లో అత్యవసర సమయాల్లో అగ్ని ప్రమాదాల భారీ నుండి బయటపడాలంటే సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం ఫైర్ ఆఫీసర్ జి.పుల్లయ్య అన్నారు. ఈ మేరకు గురువారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని పలు ఆస్పత్రుల్లో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆస్పత్రులలో ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, ఫ్లోర్‌లను ఫైర్ కంపార్టుమెంట్‌లుగా విభజించి, అగ్ని ప్రమాదాలు వ్యాపించకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, క్రీడా సామగ్రి పంపిణీ


పుస్తకాలతో విద్యార్థులు

పాల్వంచరూరల్: మండల పరిధి కిన్నెరసాని డ్యామ్ సైడ్‌లోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు కేటీపీఎస్ ఏడీ తోకల రాందాస్, కనగాల అనంత రాములు క్రీడా సామగ్రితోపాటు నోట్, జనరల్ నాలెడ్జి పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. పుస్తకాలతోపాటు రూ.లక్ష విలువగల క్రీడాసామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఇంజనీరు రాందాస్‌ను సత్కరించారు.

పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే హామీ..

గురుకుల కళాశాలకు స్పోర్ట్స్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ జి.రమేష్, పాఠశాల హెచ్‌ఎం శ్యామ్‌కుమార్‌లు ఎమ్మెల్యే కూనంనేనికి ఫోన్‌ద్వారా కోరారు. స్పందించిన ఎమ్మెల్యే స్పోర్ట్స్ కళాశాలగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

జీసీసీ కేంద్రంగా రేషన్ పంపిణీ చేయాలి

ఇల్లెందురూరల్: మండలంలోని వేములవాడ గ్రామంలో నిర్మించిన జీసీసీ భవనం ద్వారా రేషన్ పంపిణీ చేయాలని కోరుతూ గ్రామస్తులు గురువారం తహసీల్దార్ కోట రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేషన్‌షాపు నిర్వహణకు ఏర్పాటుచేసిన భవనం నిర్మాణం పూర్తయినందున జీసీసీ కేంద్రంగా రేషన్ పంపిణీ చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేసినా స్పందించకపోవడంతో మరోసారి వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్తి సుభద్ర, మూతి జయలక్ష్మి, ఈసం భద్రమ్మ, అలెం సీత, చీమల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

చార్జిషీట్ నమోదు సమంజసం కాదు

కొత్తగూడెంటౌన్: సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఈడీ చార్జిషీట్‌లను నమోదు చేయడం సమంజసం కాదని కాంగ్రెస్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ యాస యుగేందర్ అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కోర్టు ఆవరణలో టీపీసీసీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, రామారావు, నరసింహాచారీ, ఎస్.అంకుష్ పాషా, మురళీకృష్ణ, రాము, ఎస్.కోటేశ్వరావు, జగదీష్, ధనలక్ష్మీ, పాటి మౌనిక, మహేష్, ఆనంద్, ఎస్.భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి

ఇల్లెందురూరల్: మండలంలోని బోయితండా గ్రామపంచాయతీ కార్యదర్శిగా పూనెం ఈశ్వరి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు విధుల్లో ఉన్న రాజు బదిలీ అవ్వగా ఆయన స్థానంలో అశ్వాపురం మండలం నుంచి ఈశ్వరి వచ్చారు.


అంగన్‌వాడీల సేవలు అభినందనీయం



టేకులపల్లి: సీమంత వేడుకలో ఎమ్మెల్యే, అధికారులు

టేకులపల్లి: చిన్నారులు, బాలింతలు, గర్భిణుల ఆరోగ్యానికి అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలు అభినందనీయమని, అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ మేరకు ఐసీడీఎస్ టేకులపల్లి ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని ప్రెగళ్లపాడు రైతువేదికలో మండలస్థాయిలో ఏర్పాటు చేసిన పోషణ్ పక్వాడ వేడుక, పోషకాహార ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. చిరుధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయలు, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఉన్న పోషకాహార వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాశన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా, సీడీపీవో కెఎం.తార, ఎంపీడీఓ రవీంద్రరావు, సీహెచ్‌వో వజ్జా పార్వతి, సూపర్‌వైజర్లు అనురాధ, నిర్మల, యశోద, లక్ష్మి, ఖలీదా, ఎస్సై రాజేందర్, ఎంపీవో జేఎల్ గాంధీ, జిల్లా నాయకుడు కోరం సురేందర్ ఉన్నారు.

పాల్వంచరూరల్: గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ పాల్వంచ ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీప్రసన్న సూచించారు. మండల పరిధి ఉల్వనూరు బందర రైతువేదికలో సామూహిక సీమంతం, అక్షరాభ్యాసం అన్నప్రాసన నిర్వహించారు. సూపర్‌వైజర్లు, టీచర్లు ఉన్నారు.

ఇల్లెందు: పట్టణంలోని కొత్త కాలనీ (ఆర్‌అండ్‌ఆర్)లో పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా సీమంతాలు, బాలింతలకు పోషకాహారం అందించటంతో పాటు అవగాహన నిర్వహించారు. సీడీపీఓ అరుణకుమారీ, సూపర్‌వైజర్ రోహిణీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్‌లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.


పాల్వంచరూరల్: సామూహిక సీమంతం..


ఇల్లెందు: కొత్త కాలనీలో..